ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. బుధవారం చిత్తూరులోని జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన హెచ్ సి ఎల్ కంపెనీ ప్రతినిధులు, డిఆర్డిఏ, ఏపి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ వారితో కలసి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యం వారితో హెచ్.సి.ఎల్ టెక్‌బి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు అతి తక్కువ ఖర్చుతో హెచ్ సి ఎల్ కంపెనీ వారి ద్వారా ట్రైనింగ్ పొంది ఉద్యోగాలను పొందవచ్చునని తెలిపారు. హెచ్ సి ఎల్ కంపెనీలో ప్రవేశాల కొరకు వారు నిర్వహించే రాత పరీక్షల ద్వారా అర్హత పొంది, ఒక సంవత్సరం ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అనంతరం నేరుగా ఐటి ఉద్యోగాలను సంపాదించుకోవచ్చునన్నారు. అతి తక్కువ ఖర్చుతో యువతకు ఉద్యోగ కల్పన ద్వారా నిరుద్యోగ సమస్యను తీర్చవచ్చని తెలిపారు. ఇందులో ఒక నెల ప్రత్యక్షంగా ట్రైనింగ్‌క్లాస్‌లు, 5 నెలలు వర్చ్యువల్‌క్లాస్‌ల ద్వారా మొత్తం 6 నెలలు ట్రైనింగ్ అనంతరం 6 నెలల ఇంటర్న్ షిప్ పూర్తి చేయవలసి ఉంటుందని, ట్రైనింగ్ అనంతరం హెచ్ సి ఎల్ ఉద్యోగస్తులుగా కొనసాగవచ్చని తెలిపారు. ఉద్యోగం చేసుకుంటూ హెచ్ సి ఎల్ కంపెనీ వారితో టై అప్ బిట్స్ పిలానీ, శస్త్ర యూనివర్సిటీ, ఐఐఎం నాగపూర్, కె ఎల్ యూనివర్సిటీ, అమిటి యూనివర్సిటీ ల యందు ఇంజినీరింగ్, డిగ్రీ కోర్స్‌లకు చేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొదటి విడతగా 200 మంది విద్యార్థులకు ఈ అవకాశం ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రక్రియ ప్రతి 6 నెలలకు ఒకసారి పునరావృతం అవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యందు విద్యా సంవత్సరాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిపి వచ్చే వారంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకు ప్రతి కళాశాల నుండి కనీసం 8 నుండి 10 మంది విద్యార్థులను ఎంపిక చేయవల సినదిగా తెలిపారు. ఈ విద్యార్థులకు అర్హత పరీక్షలు నిర్వహించి అందులో 200 మందిని ఎంపిక చేసి ట్రైనింగ్ కు పంపడం జరుగుతుందని, హెచ్ సి ఎల్ టెక్ ప్రోగ్రాం సంబంధించి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అవసరమైన అవగాహన పెంచుకునేందుకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, డి ఆర్ డి ఏ పి డి తులసి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి, డి ఈ ఓ విజయేంద్ర రావ్, ఆర్ ఐ ఓ రమేష్, డి ఐ ఈ ఓ దయానంద రాజు, సోషల్ వెల్ ఫేర్, బి సి వెల్ఫేర్ డి డి లు రాజ్యలక్ష్మి, రబ్బానీ బాష, సెట్విన్ సి ఈ ఓ మురళికృష్ణ, హెచ్ సి ఎల్ డైరెక్టర్ సుందర రామన్, హెచ్ సి ఎల్ సౌత్ జోన్ అధినేత రాజేష్, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల, కె జి బి వి కళాశాలల ప్రిన్సిపాల్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - తిరుమల : ప్రతిరోజూ ఉదయం 45 నిమిషాల పాటు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐటిబిపి యోగా శిక్షకులు వెల్లడించారు. భారత ప్రభుత్వ హోం శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో తిరు మల ఆస్థాన మండపంలో బుధవారం ఉదయం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిబిపి ఇన్స్పెక్టర్ వైవి.రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కలికిరి వద్ద గల ఐటిబిపి 53వ బెటాలియన్ ఆధ్వ ర్యంలో యోగా దినోత్సవం నిర్వహించినట్లు చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు "అందరికీ యోగా" కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిబిపి 53వ బెటాలియన్ కమాండెంట్ అమిత్ భాటి, డెప్యూటీ కమాండెంట్ ఆయుష్ దీపక్, టిటిడి ఏవిఆర్వో కుమారి పి.నీలిమ, యోగా శిక్షకులు దినేష్ జోషి, సూరజ్ సింగ్, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.19కోట్లు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ. 1,19,27,560 వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 50 గ్రాముల బంగారం, 438 కిలోల వెండి, 72 నోట్ల విదేశీ కరెన్సీ వచ్చింది. గత నెల 31వ తేదీ నుంచి 20 రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

టీడీపీ విజయానికి గాండ్ల కులస్థులు పని చేయాలి

-రాష్ట్ర కన్వీనరు గాండ్ల విశాలాక్షి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి గాండ్ల కులస్థులు పని చేయాలని గాండ్ల తెలికుల రాష్ట్ర కన్వీనరు విశాలాక్షి కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం గాండ్ల రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు కన్నావరం హరిబాబు ఆధ్వర్యంలో గాండ్ల కులస్థుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విశాలాక్షి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీతోనే గాండ్ల కులస్థుల అభివృద్ధి సాధ్యమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గాండ్ల కులస్థులపై వివక్ష ఎక్కువైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ బీసీలకు 60 శాతం రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించిన సుధీర్ రెడ్డి గారికి విశాలాక్షి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ గుమ్మడిపూడి దశరద ఆచారి, రెడ్డి వారి గురవారెడ్డి, రాష్ట్ర గాండ్ల తెలికుల సాధికార సమితి జగన్నాథం, పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు సదాశివం, గాండ్ల తెలికుల సాధికార సమితి పార్లమెంట్ సభ్యులు ప్రసాద్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సాధికార సమితి సభ్యులు మిన్నల్ రవి, డాక్టర్ యం ఉమేష్ రావు మోరే, రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వహక కార్యదర్శి నెమ్మలూరు బుజ్జి, రాష్ట్ర బిసి మైనారిటీ విభాగం షాకీరాలీ, జిలానీ భాషా, రఫీ, పట్టణ అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, సహాయ కార్యదర్శి వజ్రం కిషోర్, పట్టణ బీసీ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, రామచంద్రయ్య, ఆర్ముగం, సిద్దులయ్య, నింద్ర సుధాకర్, ప్రకాష్, భాస్కర్, బాలాజీ, దుర్గ, రేవూరి లక్ష్మి, శ్రీదేవి, మాలిని తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మను దర్శించుకున్న కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ గంగమ్మ జాతర సందర్భంగా బుధవారం గంగమ్మను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి దర్శించుకున్నారు. కొమ్మిందల మురళీ కృష్ణ యాదవ్ ఆయనకు ఘన స్వాగతం పలికి శేష వస్త్రంతో సత్కరించారు. అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న భరత రెడ్డి పానగల్లు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్ర మంలో బాలయాదవ్, గోపాల్ యాదవ్, సురేంద్ర యాదవ్, సతీష్ యాదవ్, బన్నీ యాదవ్, వాసు యాదవ్, గణేష్, యతీష్ యాదవ్, మహేష్, రమేష్, లోకేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో వేడుకగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



విశాలాంధ్ర -సత్యవేడు: శ్రీసిటీలో బుధవారం9వఅంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత వేడుకగ ఉత్సా హంగా నిర్వహించారు. శ్రీసిటీ జన రల్ మేనేజర్ సన్యాసిరావు ఆధ్వ ర్యంలో ఉదయం 7 గంటలకు స్థానిక విజిటర్స్ సెంటర్ ఆవరణలోజరిగిన యోగా కార్యక్రమంలో సుమారు 260 మంది పాల్గొన్నారు. భారతదేశంలో ప్రారంభమైన పురాతన అభ్యా సనయోగాను ప్రోత్సహిస్తూఏటాఅంతర్జాతీయ యోగా దినో త్సవం జరుపుకుంటున్నట్లుఈ సందర్భంగా సన్యాసిరావు పేర్కొన్నారు. 'వసుధైక కుటుంబం' థీమ్‌గా ఎంపిక చేయబడడంతఈ ఏడాది అంతర్జాతీయ యోగాదినో త్సవ ప్రత్యేకతగాఆయన తెలిపారు. కార్యక్ర మంలోశ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు,శ్రీసిటీ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌జగదీష్ నాయక్, సెజ్ స్పెసిఫైడ్ ఆఫీసర్ మధుబాబు, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ కమీషనర్ సత్యనారాయణ, శ్రీసిటీ సెక్యూరిటీ విజిలెన్స్ హెడ్ రమేష్ పాల్గొన్నారు.

పాఠశాల తెరిచి పది రోజులైనా బడిబాట పట్టని విద్యార్థులు

విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రజాప్రగతి ట్రస్టు విద్యపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి గ్రామీణ మండలం, రాచకున్నేరి పంచాయతీ, వంకరాయి మిట్ట గిరిజన కాలనీ, టిఎంవి కండ్రిక గిరిజన కాలనీలలో పాఠశాల తెరచి సుమారు పది రోజులైనప్పటికీ కొంతమంది విద్యార్థులు పాఠశాలకు రాకుండా ఉండటంతో ప్రజాప్రగతి ట్రస్టు నాయకులు కాలనీలను బుధవారం సందర్శించి చదువుపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్దే కాలక్షేపం చేస్తున్నారని తెలిసి పాఠశాలకు రానీ కారణాలు తెలుసుకునేందుకు ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రదీప్ కుమార్, చల్లపాలెం గ్రామ సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సురేఖ, మహిళా శిశు సంరక్షణ కార్యదర్శి మునిభారతి కాలనీలో పాఠశాలకు రాని విద్యార్థులను తల్లిదండ్రులకు విద్యపై అవగాహన కల్పిస్తూ, విద్యతోనే అభివృద్ధి అని, విద్య వల్ల కలిగే భవిష్యత్తు అని, పేదరికం నుండి బయట పడాలంటే చదువుకోవాలని అవగాహన కలిగించారు. ప్రభుత్వము పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు ఉచితంగా అందించే మధ్యాహ్న భోజనం, జగనన్న విద్యా కానుక కిట్లు, బట్టలు, యూనిఫామ్, పుస్తకాలు, బూట్లు, డిక్షనరీలు, నోట్ పుస్తకాలు, టెక్స్ట్ బుక్స్, అమ్మ ఒడి తదితర అంశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, నేటి నుండి పాఠశాలకు వచ్చే విధంగా విద్యార్థులను ఒప్పించారు. తల్లిదండ్రులకు పాఠశాలకు రాకుంటే తమ పిల్లల భవిష్యత్తు నాశనమవుతుందని, రాబోయే రోజుల్లో పాఠశాలకు రాని విద్యార్థులు బాల కార్మికులుగా బాల్యవాహలు జరిగి భవిష్యత్తు నష్టపోతారని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాలకు తమ పిల్లలను తప్పక పంపాలని కోరారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర - ఎర్రవారిపాలెం : ఏపీమోడల్ స్కూల్ యర్రావారిపాలెం నందు ఘనంగానిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంతిరుపతి జిల్లా యర్రా వారి పాలెం మండలం లోని ఆదర్శ పాఠశాల నందు కళాశాల ప్రిన్స్ పాల్ శ్రీమతి,బి . టి. శ్రీదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవమును నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల యోగ ఆసనాలు గురించి విద్యార్థులకు వివరించారు. ,యోగ చేయడం వలన దాని ఉప యోగాలు విద్యార్థులకు ఎలా ఉపయోగపడతాయో ప్రిన్స్ పాల్ శ్రీదేవి తెలియజేశారు. తర్వాత విద్యార్థుల అందరూ యోగ ఆసనాలు చేశారు . ఈ కార్యక్రమంలో బోధన ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజిఎం స్కూల్‌లో ఘనంగా యోగ డే వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎంజీఎం స్కూల్ నందు ఇంటర్నేషనల్ యోగ డే వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ కార్యక్రమంలో పాల్గొని పిల్లలతో పాటు యోగ అసానం వేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యోగ చేయడం వలన పిల్లలకి, పెద్దవాళ్ళకి వ్యక్తిత్వవికాసం,దేహదారుఢ్య పెరుగుదలకు, మేధాశక్తికి ఎంతో దోహద పడుతుందని, ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా ఎంజీఎం స్కూల్లో ఘనంగా యోగ డే ను జరుపు కున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తో పాటు ఎం జీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నంనాయుడు, యోగ టీచర్ సుజాత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం



విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల యందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 21.06.2023వ తేది బుధవారం ఉదయం 7.00గంటలకు యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా! రామ్ గారు తెలియచేస్తున్వారు. ఈ సందర్భంగా శ్రీ, పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.శరణ్ బి సింగ్ మాట్లాడుతూ... 2014లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి జూన్ 21వ తేది యోగా ఆవశ్యకత, బలం, సమతుల్యత, ఫిట్‌నెట్ పెంచడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమంగా యోగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 20 రోజులుగా యోగా శిక్షణను అందించిన యోగా గురువులు యస్. వి.సురేస్, అలాగే, సిద్ధ క్లినికల్ లీసెర్చ్ యూనిట్‌కు చెందిన డా.కె.సామ్రాజ్, ను శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.శరణ్ జి సింగ్ గార్లను దుశ్శాలువాతో సన్మానించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో యం.జి.బి.యస్, నర్సింగ్, ఫిజియోథెరఫి విద్యార్థులు మరియు సిద్ధా వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపల్ డా.మాధవి, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.సుధారాణి, కె.భూపాల్,శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల డాక్టర్లు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

హోటళ్ల తనిఖీల పేరుతో అక్రమ వసూళ్లు

- కమిషనరుకు ఎన్ సీఆర్ సీ ఫిర్యాదు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో హోటళ్ల తనిఖీ పేరుతో నెల్లూరుకు చెందిన ఓ సంస్థ వారు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సంఘటన బుధవారం వెలుగు చూసింది. ఈ అక్రమ వసూళ్లపై జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు బాలాజీ నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి పురపాలక సంఘం సిబ్బందిని అప్రమత్తం చేశారు. వారు వెళ్లి పరిశీలించే లోపే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారు పరారీ అయ్యారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధివీధిలో గల ఓ హోటల్, రిపబ్లిక్ క్లబ్ సమీపంలో ఓ బేకరిలో ఈ సంస్థ వారు రూ.2,350ల వంతున అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. వారు ఇచ్చిన రసీదులోని ఫోను నంబరు ఆధారంగా కమిషనరు బాలాజీ నాయక్ వారిని విచారించగా ఇకపై ఇలా వసూలు చేయమని చెప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ అక్రమాలను అడ్డుకున్న జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబును పలువురు అభినందించారు. నెల్లూరుకు ఓ సంస్థ వారు గత కొన్ని రోజులుగా శ్రీకాళహస్తికి వచ్చి హోటళ్లు, బేకరీలు తనిఖీలు చేస్తున్నారు. నిర్వహణ బాగా లేదంటూ జరిమానా పేరుతో నిర్వాహకుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. తనిఖీలు నిర్వహించి తాము ఇచ్చే ధృవీకరణ పత్రాలే ఫైనల్ అంటూ ప్రచారం చేస్తున్నారు. దీంతో చాలా మంది హోటళ్లు, బేకరీల నిర్వాహకులు వారిని నమ్మి నగదు చెల్లిస్తున్నారు. ఇదే అదనుగా సదరు సంస్థ వారు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ జేబులు నింపుకునే వారు. ఈ విషయం తెలుసు కున్న జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ చైర్మన్ కోటేశ్వరబాబు ఫుడ్ ఇన్ స్పెక్టరు. పురపాలక సంఘం కమిషనరుకు ఫిర్యాదు చేయడంతో ఈ అక్రమం వెలుగు చూసింది. ఇకపై ఇలాంటి వసూళ్లకు ఎవరైనా పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఆక్రమణల నియంత్రణకు సహకరించాలి : కమీషనర్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం లో ఆక్రమణలు పెరగకుండా పట్టణ పౌరులే స్వచ్ఛం ధంగా సహకరించాలని మున్సిపల్ కమీషనర్ తోట సాయినాథ్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా విలీన పంచాయతీలలో మున్సిపల్ నిబంధనలు, చట్టాల పట్ల సరైన అవగాహన లేక కొందరు పాత పద్ధతిలోనే నిర్మాణాలు చేపడుతు న్నారని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలో చట్ట బద్ధంగా తీసుకున్న సరైన అనుమతులతోనే విస్తరణలు, నిర్మాణ పనులు చేయాల్సి ఉంటుందన్నారు. ఆక్రమణలను ప్రోత్సాహించడం, పక్షపాత ధోరణిలో వ్యవరించమన్నారు. మున్సిపల్, పంచాయతీ నిబంధనలకు వ్యత్యాసం తెలియక కొందరు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పట్ల అపోహలకు గురవుతున్నారన్నారు. గూడూరు పట్టణం, శివారు ప్రాంతాలలో పారిశ్రామిక వాడలు, ఇతర అభివృద్ధి పనులు జరుగనున్న దృష్ట్యా విస్తారమైన రోడ్లు ఎంతో అవసరమని కమీషనర్ తెలిపారు. ప్రజలందరూ సహృదయంతో స్పందించి అర్థం చేసుకుని రోడ్డు వైపు ఆక్రమణలను స్వచందంగా తొలగించుకోవాలని సూచించారు. సచివాలయ సిబ్బంది, గూడూరు మున్సిపాలిటీకి సంపూర్ణ సహకారం అందించాలని కమీషనర్ సాయినాథ్ కోరారు.

దుర్గంధం వెదజల్లుతున్న పెద్ద కాలువ



విశాలాంధ్ర -తిరుపతిరూరల్ : తిరుపతి మునిసిపాలిటీ నుండి తిరుపతి రూరల్ మండలం పద్మావతీపురం గ్రామ పంచాయితీ మీదుగా వెళ్లే పెద్ద మురికి కాలువలో దుర్గంధం వెదజల్లు తున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఆ పెద్ద కాలువ దుర్గంధానికి 300కుటుంబాలు ముక్కు మూసుకుని జీవనం సాగిస్తున్నారు.తిరుపతి మునిసిపాలిటీ పరిధి నుండి పద్మావతీ పురం పంచాయితీని ఆనుకుని వెళ్ళే కాలువలో చేపలు వ్యర్థాలు,కళ్యాణ మండపాల నుండి మిగిలిన ఆహార పదార్థాలను, వ్యర్థాలను, ముని సిపాలిటీ పరిధిలోని ఇండ్లలోని వ్యర్థాలను,ప్లాస్టిక్ వ్యర్థాలను ఆ కాలువలో వేయడం ద్వారా ఎక్కడిక్కడ మురుగు నీరు సాఫీగా వెళ్ళనందున దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు ఆవా సాలుగా ఏర్పం చుకొని రాత్రి పూట వీరవిహారం చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఈ దుర్గం ధంతో శ్వాసకోశ వ్యాధులు,అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని,ఇప్పటికే రోగాల బారినపడి ఉన్నారని స్థానికులు వాపోయారు.పెద్ద కాలువను శుభ్రపరచి ఈ దుర్గంధం నుండి విముక్తి కల్పిం చాలని గ్రామ సర్పంచ్ గరికపాటి జ్యోతి దృష్టికి స్థానికులు తీసుకెళ్ళగా మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బం దిని పురామాయించి కొద్ది మేర శుభ్రపరచారు.పంచాయితీ సిబ్బంది కూడా పలుమార్లు పెద్ద కాలువ శుభ్రపరచారు.ఆధునిక పరికరాలు లేనందున పెద్ద కాలువలో మురికి అలానే ఉంది.నగరపాలక అధికారులు స్పందించి పెద్ద కాలువను శుభ్రపరచాలని స్థానికులు కోరుతున్నారు.

ఆసనాలు ఏకాగ్రతను పెంచుతాయి : ప్రిన్సిపల్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రాణాయామం, సూర్య నమస్కారాలు మొదలైన ఆసనాలు విద్యార్థులలో ఏకాగ్రత పెంచుతాయని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాజశేఖర్ పేర్కొ న్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు వ్యా యామ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవంను బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంకు పి.రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ యోగాసనాలు ప్రదర్శిస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రాణాయామం, సూర్య నమస్కారాలు మొదలైన ఆసనాలు విద్యార్థులు లో ఏకాగ్రత పెంచుతా యని తద్వారా విజయసాధనకు తోడ్పడుతాయని పేర్కొన్నారు. నేటి యాంత్రిక జీవనంలో యోగా పాత్ర ఎంతైనా ఉందని కుంగుబాటు, మానసిక ఒత్తిడి వంటి వాటి నుంచి ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, వ్యాయామ విభాగ అధిపతి నరసింహ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దీనదయాళ్, ఇతర అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

నవోదయ విద్యాలయాలకు ఎంపిక అయిన 42 మంది విశ్వం విద్యార్థులు



విశాలాంధ్ర -తిరుపతి: జాతీయ స్థాయిలో 2023-2024 విద్యా సంవత్సరానికి 29 ఏప్రిల్ 2023 జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాలు ఈ రోజు విడుదలయ్యాయి,ఈ ఫలితాల్లో కే.హర్షిత్,బీ.చందు ప్రజ్వల్,జీ.కార్తీకద్యుతి, బీ.హే మంత్ కుమార్,పీ.జ్ఞానేంద్ర రెడ్డి,ఎం.తీర్థ, టి.వీ.రాజ్ ప్రియన్,జే.శసంక్,ప్రణీత్,ఏ.నిఖిల్ మనీష్ తదితరులతో పాటు 42 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగ ఉత్తమ ఫలితా లను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డా౹౹యన్. విశ్వనాథరెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి,కరస్పాండెంట్ యన్. తులసీవిశ్వనాథ్‌లు విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత33 సంవత్సరాలుగా జాతియ స్థాయిలో జరిగే సైనిక్,నవో దయ,మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాదిస్తునట్ల తెలియచేశారు.

ఆర్థిక లావాదేవిలపై క్విజ్



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుడి కే. రమణయ్య ,అధ్యక్షతన సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగార్జున్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాలు మేరకు విద్యార్థులకు ఆర్థిక లావాదేవీల అక్షరాస్యత పై క్విజ్ పోటీలు నిర్వహించారు మండలంలోని 5 ఉన్నత పాఠశాలల నుండి 8,9,10 తరగతుల విద్యార్థులకు ప్రతి పాఠశాల నుండి ఇద్దరు చొప్పున 10 మంది విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి,బి.ఎన్ కండ్రిగ ఉన్నత పాఠశాల విద్యార్థులు సి.దయాన, ఎ ఎస్ పుష్కాల్,రెండవబహుమతి చల్లమాంబ పురం విద్యార్థులు ఎస్.పూంగోడి,డి ఆదర్శని, మూడవ బహుమతి పల్లమాల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ కిరణ్ తేజ, వై కారుణ్య లకు లభించాయి. మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 4000 రూపాయలు, మూడవ బహుమతి 3000 రూపాయలు అర్బిఐ వారు బ్యాంకుఖాతాలోజమచేస్తారు. ఈకార్యక్రమంలోశిరోమణిఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థులకు క్విజ్ నిర్వహణ

విశాలాంధ్ర -బాలాయపల్లి : స్థానిక బాలాయపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల నందు బుధవారం భారతీయ రిజర్వు బ్యాంకు నిర్వహించిన "అఖిల భారత స్కూల్ క్విజ్ 2023" ప్రోగ్రాం బాలాయ పల్లి కెనరా బ్యాంకు మేనేజర్ జమళ్ళ వెంకట రత్నయ్య, ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో క్విజ్ ప్రోగ్రాం నిర్వహిం చారు .మండలం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లు క్విజ్ ప్రోగ్రాం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గెలిచిన విద్యార్థులకు కెనరా బ్యాంకు మేనేజర్ జమళ్ళ వెంకట రత్నయ్య ప్రధాన ఉపాధ్యాయులు రవీంద్ర రెడ్డి సర్టిఫికెట్స్ అందచేశారు.

బాలలను పనుల్లో పెట్టుకుంటే చర్యలు

విశాలాంధ్ర-కోట : బాలలను పనుల్లో పెట్టుకుంటే చర్యలు తప్పవని సహాయ కార్మికశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ పేర్కొన్నారు. మండలపరిదిలోని కోట,విద్యానగర్‌లలో బాలకార్మికులచే వెట్టిచాకిరీ చేయిస్తున్న యజమానులపై సహాయ కార్మిక శాఖ కమిషనర్ సురేష్ కుమార్ అధికారులు దాడులు చేశారు. ఈ క్రమంలోనే నలుగురు బాలకార్మికులను గుర్తించారు. చాకిరీ చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మికుల చేత పనులు చేయించడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .పిల్లల తల్లిదండ్రులు కూడా నైతిక భాధ్యత తీసుకుని వారిని విద్య హక్కు చట్టం కింద పాఠశాలకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మహిళాపోలీస్ శశి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ మాట్లాడుతూ యోగా అంటే తనువును, మనసును, ఆత్మను ఏకం చేసే ఒక సాధనం అన్నారు. ప్రపంచానికి భారత దేశం అందించిన అద్భుతాలలో యోగా ఒకట న్నారు, అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచమంతా 198 పైగా దేశాలలో కోట్లాది మంది యోగా చేస్తున్నారన్నారు. 2500 క్రితం సాధువులు యోగ సాధ నం చేసేవారని, ఉరుకులు, పరుగుల జీవితంలో ప్రశాంతత లేకుండా పోయిందన్నారు. చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని రోజు సమయం దొరికితే చిన్న చిన్న యోగాసనాలు చేయడంతో మనసు ఆరోగ్యం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు యోగాసనాలు నేర్చుకుని యోగా చేయడం వలన మన మనసుకి ప్రశాంతత, మంచి ఆరోగ్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు చైతన్య, కిరణ్, నవీన్, మహేష్, ప్రదీప్, అధ్యాపకులు శివ, మహేష్, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు యోగ దోహదపడుతుంది



విశాలాంధ్ర - రేణిగుంట : యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని పంచాయతీ కార్య దర్శిపి. రమణకుమార్, రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.ఎం. పి . హెచ్. ఈ. ఓ. రామకృష్ణ తెలిపారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువరాజు పల్లి సచివాలయం నందు యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. యోగా అనే పదం సంస్కృతం యజ అనే దాని నుండి వచ్చింది. యజ అంటే చేరడం లేదా ఏకం చేయడంఅని అర్థం. శరీరం, మనసును ఏకం చేయడమే యోగా లోని పరమార్థం. దాదాపు 500 ఏళ్ల చరిత్ర కలిగిన యోగాశాస్త్రం ప్రపంచానికి భారతీయులు అం దించిన అద్భుతమైన కానుక. శాంతి కోసం యోగా అనే నినాదంతో ఆ ఏడాది యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. జూన్ 21 ఉత్తరార్థగోళంలో అత్యధికంగా పగటి సమయం ఉన్న రోజు. అందుకే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో దీనికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. అందుకే ఈ రోజునే అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహించుకోవాలని ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో ప్రధాని నరేంద్ర మోడీ 2014 ప్రతిపాదించారని తెలిపారు. దీని ద్వారా రక్తపోటు తగ్గించడానికి యోగా ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు. వీరభద్రాసనం, శీర్షాసనం, హలాసనం, భైజంగాసనం లాంటి ఆసనాలు చేయడం ద్వారా గుండె సమస్యలకు దూరంగా ఉండవచ్చు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి శైలజ, ఏఎన్ఎం, జ్యోతి రాణి ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

చిత్తూరు డెయిరీని పరిశీలించిన కో ఆపరేటివ్ ఎండి

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు విజయా డెయిరీ ని ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఫెడరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.బాబు,జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, అమూల్ సంస్థ ప్రతినిధులు బుధవారం పరిశీలించారు. ఈ డెయిరీ కి చెందిన ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం అగ్రిమెంట్ కింద అమూల్ సంస్థకు ఇటీవల అప్పగిస్తూ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అమూల్ సంస్థ త్వరలోనే ఇక్కడ డెయిరీ ఏర్పాటు చేయనున్నది. వచ్చే నెల మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ డెయిరీ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఇందుకోసం అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చిత్తూరులోని విజయ డెయిరీ పరిసరాలను అధికారులు పరిశీలించారు.వీరి వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, అమూల్ సంస్థ ఆపరేషన్ హెడ్ అమర్ జిత్ సింగ్, ఆపరేషన్ ప్లాంట్ హెడ్ మనోజ్ ప్రొడక్ట్స్ హెడ్ విక్రమ్ చౌద,డిసిఏఓ వనజ, డి సి ఓ బ్రహ్మానంద రెడ్డి,డిస్ట్రిక్ట్ డైరీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవిచంద్రన్,డి ఆర్ డి ఏ పీడీ తులసి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ప్రభాకర్,చిత్తూరు ఆర్డీఓ రేణుక, చిత్తూరు తహసీల్దార్ కిరణ్ సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కుతూహలమ్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మాజీ డిప్యూటీ స్పీకర్ కుతూహలమ్మ జయంతి సందర్భంగా మండలంలోని టిడిపి కార్యాలయంలో శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు తర్వాత ఆమెను స్మరించుకొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె మంత్రిగా డిప్యూటీ స్పీకర్ గా ఇలా ఎన్నో పదవులు అలంకరించి మన జిల్లాకు ఎంతో సేవ చేశారని ఆమె వెంట ఉన్న ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం ఆమె అహర్నిశలు పాటుపడే వారిని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వామి దాస్ చిత్తూర్ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వెంకటేష్ చిత్తూర్ పార్లమెంటరీ టిఎన్టియుసి కార్యదర్శి జీవరత్నం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా పై తహసిల్దార్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలం లోని గొడుగుచింత రెవెన్యూ, తార్లభయలు రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వ భూములు కబ్జా కు గురవుతున్నాయని స్థానిక సర్పంచ్ నక్కా బాబు బుధవారం తహసిల్దార్ లక్ష్మినారాయణ కు పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా కొందరు ఆర్థిక,అంగ బలం ఉన్న వారు యథేచ్ఛగా చెరువులు,ప్రభుత్వ భూములు,కుంటలు,దేవుడు మాన్యాలు కబ్జా చేసి రాత్రికి రాత్రే చెట్లు నాటేస్తున్నారని అన్నారు.గతంలో పలుమార్లు ఫిర్యాదు చేశామని అన్నారు.తమ పంచాయతీలో సెంటు భూమి లేని నిరుపేదలు ఉన్నారన్నారు. ధనిక కుటుంబాలకు చెందిన వారే ఒక్కొక్కరు 20 నుంచి 30 ఎకరాలు ప్రభుత్వ భూములు అక్రమించుకుంటున్నారని అన్నారు.వీటిమీద పరిశీలన జరిపి పేదలకు భూములు పంచాలని విజ్ఞప్తి చేసారు.

విద్యార్థులకు బ్యాంకింగ్ ఆర్థిక అంశాలపై అవగాహన

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల యందు బుధవారం విద్యార్థినీ విద్యార్థులకు బ్యాంకింగ్ మరియు ఆర్థిక అభివృద్ధి అంశాలపై అవగాహన ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ తీర్కీ అధికారిని రమ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలమనేరు మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న8,9,10 విద్యార్థిని విద్యార్థులు ఆర్బిఐ నిర్వహించిన పరీక్షలు రాయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాల నుండి ఇద్దరు చొప్పున 20 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరైనారు. ఈ పరీక్షల సమయంలో అధికారులతో పాటు బ్యాంకు మేనేజర్ అధికారిని ఇన్విజిలేటర్లుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లను వారు ప్రధానం చేశారు.

యోగాతో ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత సాధ్యం

విశాలాంధ్ర - కుప్పం : ఇంటర్నేషనల్ యోగ దినోత్సవము పురస్కరుంచికొని, పీ.ఈ. ఎస్ వైద్య కళాశాల ఆడిటోరియం నందు యోగ దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 500 మందికి పైగా విద్యార్థులు , సిబంది పాల్గొన్నారు. యోగ గురువు రీమా రావు , పవిత్ర విద్యార్థుల చేత ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా. ర్యాలీ సుబ్బా రావు మాట్లాడుతూ ప్రతిరోజు యోగ ప్రాక్టీస్ చేయడంవల్ల ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ఏకాగ్రత ద్వారా లక్ష్య సాధన పై దృష్టి సారించే అవకాశం ఉందని. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని, తద్వారా తన మనసును అదుపులో వుంచుకొనే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీ.ఈ.ఎస్ వైద్య కళాశాల డీన్ , ప్రిన్సిపాల్ డా. కృష్ణ రావు , నర్సింగ్, పారామెడికల్ ప్రిన్సిపాల్, అన్ని విభాగ అధిపతులు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ , పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటినుంచి ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులు స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల 23 నుంచి అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ సోమనాథ్ తెలిపారు.బుధవారం ఆయన ఆలయంలోని ఏర్పాట్లను పరిశీలించారు. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ద్రౌపదీ అమ్మవారి ఆలయంలో జరిగే ఈ ఉత్సవాలకు అత్యధికంగా భక్తులు తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని చెప్పారు. అదే విధంగా గ్రామస్తులు, ఉదయదారులు కార్యక్రమ నిర్వాహణకు సహకరించాలని కోరారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పలువురు పాల్గొన్నారు.

వైయస్సార్సీపీకి సైనికుల్లా పనిచేస్తాం

- రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా

విశాలాంధ్ర -బంగారుపాళ్యం - వైయస్సార్సీపీని రాష్ట్రంలో తిరిగి అధికారంలోనికి తీసుకొచ్చేందుకు సైనికుల వలె పనిచేస్తామని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా అన్నారు బుధవారం మండల కేంద్రమైన బంగారుపాళ్యంలోని ఆయన స్వగృహం నందు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కలసి ఆయనకు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీని రెండోసారి రాష్ట్రంలో అధికారంలోనికి తీసుకొచ్చేందుకు బీసీ సంఘాలన్నింటినీ కలుపుకొని ముందుకెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు సుగుణాకర రెడ్డి విద్యాసాగర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్ సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి నాయకులు కృపా సాగర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అన్ను, ఎం బి కృష్ణమూర్తి ,ప్రకాష్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, తగ్గువారిపల్లె సురేంద్ర, యువ నాయకులు మహేంద్ర, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండలంలోని పి.ఎస్, యుపిఎస్ ప్రధానోపాధ్యాయులకి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వెల్ఫర్ అసిస్టెంట్లకు బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా ఎంఇఓలు విజయ కుమార్, మనోజ్ లు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం కావడంతో జగనన్న విద్యాకానుక, పిల్లలకు పంపిణి చేయడం గురించి, గోరుముద్ద, నాడు -నేడు పతకాల కింద జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఎఇ నాగభూషణం తెలిపారు.

యోగా తో సంపూర్ణ ఆరోగ్యం:జేసి

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రతి రోజు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక పివికే యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ లో ఉన్న యోగా కేంద్రం నందు నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భీమారావు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ్ కుమార్ తో కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రతిరోజు గంట సేపు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రశాం తత జీవితం గడపడానికి యోగా చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు, ప్రతి ఒక్కరు రోజు గంట సేపు యోగ చేసే విదంగా అలవాటు చేసుకోవాలన్నారు. యోగ చేయడం వల్ల శరీరానికి సమతుల్య కల్పించడం, ఆరోగ్యకరమైన శరీరాకృతి భంగిమను అందించడం, జీవక్రియను మెరుగుపరచడం, అలసటను తగ్గించడం వంటి సాధారణ సమస్యలను నుండి హృదయ స్పందన రేటును నియంత్రించడం, అధిక రక్తపోటు, గుండెపోటు, మధుమేహం, ఒత్తిడి స్థాయిలను తగ్గించడం వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారం చూపుతుందన్నారు. యోగా చేయడం వల్ల రోజంతా ప్రశాం తంగా ఉండటమే కాకుండా జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినో త్సవ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయంలో యోగాకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రస్తుత ఆహార అలవాట్లు, అనారోగ్య సమస్యలు, ఒత్తిడి నుండి విముక్తి పొందడానికి యోగా చాలా ఉపయోగపడుతుందని తెలిపారు, రోజు దినచర్యలో భాగంగా ప్రతి ఒక్కరు గంట సేపు అయిన యోగా చేయడం, లేదా పది నిమిషాలైనా ప్రాణయం చేయడం వల్ల జీవితాంతం ఆరోగ్యంగా ఉంటామన్నారు. అనారోగ్యంతో బాధపడేవారు ఎన్ని రకరకాల మందులు వాడడం వల్ల ఆరోగ్యం బాగుపడదని, ప్రతి రోజు ఒక గంట సేపు యోగా, ప్రాణయం చేయడం వల్ల ఆరోగ్యవం తులుగా ఉంటారని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సంద ర్భంగా యోగా కేంద్రం నందు జిల్లా జా యింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భీమారావు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఐ. కరుణ్ కుమార్, జడ్జి శ్రీనివాసులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది చేత యోగ గురువు అనురాధ యోగాసనలు చేయించారు.

క్లాప్ ఆటో డ్రైవర్లకు జీతాలను చెల్లించాలి:ఏఐటీయూసి

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పారి శు ధ్యం విభాగంలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లకు పెండింగ్ జీతాలు మంజూరు చేయాలని, ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ లో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడానికి ప్రజల వద్ద సేకరించడానికి క్లాప్ ఆటో డ్రైవర్లను రెడ్డి ఎంటర్ప్రైజెస్ మ్యాన్ పవర్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ విజయవాడ వారికి కాంట్రాక్ట్ ఇచ్చినప్పుడు నుండి డ్రైవర్లకు కనీస వేతనం, ఐడెంటి కార్డు, యూనిఫారం మంజూరు చేయకపోగా కార్మికులకు ప్రతి నెల జీతం ఇవ్వడంలో జాప్యం చేయడమే కాకుండా, అప్పుడప్పుడు ఆటోలకు పెట్రోలు కూడా పట్టి ఇవ్వకుండా డ్రైవర్లను ఊరక కూర్చోబెట్టడం సరికాదన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్లను ప్రభుత్వ అప్కాసులో చేర్చాలని డిమాండ్ చేశారు. చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ జోక్యం చేసుకొని రెడ్డి ఎంటర్ప్రైజెస్ మాన్ పవర్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ విజయవాడ వారిపై చర్యలు తీసుకొని పనులు సక్రమంగా జరిగే విధంగా జీతాలు సక్రమంగా వచ్చే విధంగా చర్యలు తీసుకొని క్లాప్ ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కేమని, యూనియన్ నాయకులు అజీమ్ భాష, గిరిబాబు, బాలాజీ,హేమచంద్ర, పృథ్వి, చిరంజీవి, మురగ, హరి తదితరులు పాల్గొన్నారు.

క్వారీ లీజును రద్దు చేసి వడ్డెరలను ఆదుకోవాలి

విశాలాంధ్ర - వి. కోట : నాలుగు దశాబ్దాలుగా గ్రామం లోని వడ్డెరలు జీవనోపాధి గా బండ కొట్టి జీవించే వారని గతేడాది కాలంగా అదే బండను ఓ వ్యక్తి కి ప్రభుత్వం లీజుకివ్వడంతో పదుల సంఖ్యలో కుటుంబాలు పనిలేక వీధిన పడ్డామని క్వారీనీ రద్దు పరచి వడ్డెరలు ఆదుకోవాలని బుధవారం యడగొరికి గ్రామస్తులతో పాటు కృష్ణాపురం పంచాయతీ లోని బండ పని కార్మికులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కృష్ణాపురం పంచాయతీ యడగొరికి గ్రామంలోని రంకెలబండ క్వారీ లో దశాబ్దాల నుండి యడగొరికి గ్రామంలోని వడ్డెరలతో బాటు కృష్ణాపురం పంచాయతీ లోని రాతి బండ కార్మికులు బండ కొట్టి జీవనోపాధి తో కుటుంబాల పోషణ కొనసాగుతుండే వారని అయితే రంకెల బండ ను గతేడాది గోవిందరాజులు అనే వ్యక్తి కి సంవత్సరం పాటు లీజుకు ఇవ్వడంతో బండకు వెళ్లలేక తాము జీవనోపాధి కోల్పోయామని ఆవేదన చెందుతున్న గ్రామస్తులు ఈ నెల 28 వ తేదితో క్వారీ లీజు కు పొందిన గోవిందరాజు అనే వ్యక్తి కి లీజు సమయం పూర్తౌతుందని మళ్లీ అదే వ్యక్తి లీజు గడువును పెంచుకోవడానికో లేక కొత్తగా మళ్ళీ లీజు పొందటానికో ప్రయత్నాలు చేపడుతున్నాడని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లీజు కాలం పూర్తౌతున్నందున రెక్కల బండను ఏ ఒక్కరికో లీజు కు ఇవ్వకుండా గ్రామంలోని రాతి బండ కొట్టి జీవనం చేసుకునే కుటుంబాలను ఆదుకోవాలని పంచాయతీ ప్రజలు ధర్నా చేపట్టారు. బండపై హక్కులు స్థానిక వడ్డెరలకే కల్పించాలని రెవెన్యూ కార్యాలయం ఎదుట బైఠాయించారు. గతంలో ఇదే విషయాన్ని తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినా తమకు న్యాయం జరగలేదని. ప్రస్తుతం శాసన సభ్యుడు, జిల్లా పరిషత్ ఛైర్మెన్‌ల దృష్టికి తీసుకెళ్లి నా ఫలితం లేక పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెరలు హక్కులను కాల రాస్తు న్నారని రాతి బండ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ రంకల బండ క్వారీనీ గతంలో లీజు పొందిన వ్యక్తికి కానీ మరొకరికి కానీ లీజు కు ఇవ్వకుండ రంకల బండ పై పంచాయతీ లోని వడ్డెరలకు బండకొట్టుకొని బ్రతికేలా ఉపాధి కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు.రంకలబండ పై గత 40 ఏళ్లుగా అదే వృత్తి గా జీవనోపాధి తో బతుకుతున్న తమ కుటుంబాలను ఆదుకోవాలని మునస్వామి, సుబ్ర హ్మణ్యం, మంజునాథ్, బాబు,సురేష్, అమర్నాథ్ లు రెవెన్యూ కార్యాల యం ఎదుట బైఠాయించారు.

అమరరాజా పాఠశాలలో ఘనంగా యోగ, సంగీత దినోత్సవాలు

విశాలాంధ్ర - రేణిగుంట - అంతర్జాతీయ యోగ, సంగీత దినోత్సవాలను పురస్కరించుకొని రేణిగుంట మండలం కరకంబాడి అమరరాజా పాఠశాలలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవప్రియ మాట్లాడుతూ ప్రపంచమంతా వసుదైవ కుటుంబకం అనే థీమ్ తో ఈ సంవత్సరం యోగ దినోత్సవం జరుపుకుంటున్నామని, ప్రతిరోజు యోగ చేయడం, సంగీతం వినడం వలన ఒత్తిడికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు యోగ మెరుగైన సాధనమని యోగా వల్ల మనసు, శరీరం తేలికవుతాయని, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత చేకూరుతుం దన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

పోరాచ్చమ్మ ఆలయదర్శనం కోసం
దళితులు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రదర్శన

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలోని పోలాక్షమ్మ ఆలయంలో దళితులు పూజల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు డి మహేష్ అంబేద్కర్ ట్రస్ట్ భవన్ కోశాధికారి పి కుప్పయ్య కోరారు. ఈ మేరకు పుత్తూరు ఎమ్మార్వో వినతి పత్రం అందించారు. కొన్నేళ్లుగా గ్రామంలో నివసిస్తున్న దళితులకు ఆలయ ంలో ప్రవేశం ఇస్తున్నారే తప్ప పూజలో పాల్గొనడానికి కొన్ని అగ్రవర్ణాల వారు నిరాకరిస్తున్నారు. తమకు పూజల్లో పాల్గొనే విధంగా కృషి చేయాలని స్థానిక సర్పంచ్ పలువురు గ్రామ పెద్దలకు విన్నవించినా పట్టించుకోలేదు. గతంలో స్పందనలో కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. పోలాక్షమ్మగుడి పూజ కార్యక్రమం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దళితులు పూజా కార్యక్రమాలు పౌర్ణమి పూజ అమావాస్య పూజ చేసుకోవడానికి మీకు అనర్హులని తేల్చి చెప్పేశారు. గ్రామస్తులు వెళ్లి సర్పంచ్‌కి,ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులకి గ్రామ పెద్దలకి, మొరపెట్టుకున్న, ఎవరు స్పందించలేదు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా దళిత గ్రామాలకు మాత్రం ఇంకా కూడా స్వతంత్రం రాలేదు అగ్రవర్ణాలు చెప్పిందే శాసనం చేసిందే చట్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. గతంలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పుత్తూరు తాసిల్దార్ తో ఫోన్ ద్వారా మాట్లాడి దళితులు పోలాక్షమ్మ ఆలయంలో పూజలు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలమురుగన్ డీలర్ రత్నం గ్రామస్తులు బాబు చక్రపాణి గజపతి మనోహర్, చంద్ర ,మునయ్య నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర - చౌడేపల్లి : అంతర్జాతీయ యోగా దినోత్సవము సంధర్భంగా చౌడేపల్లి మండల కాంప్లెక్స్ నందు స్థానిక ప్రజా ప్రతినిధులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ ,పర్యావరణం , ఎలక్ట్రిసిటీ భూగర్భ గనుల శాఖా మంత్రి వర్యుల ముని తుకారాం గారితో కలసి పాల్గొని , యోగాసనాలు వేసి, ప్రసంగించిన చిత్తూరు జడ్పీ సీఈఓ .పి .ప్రభాకర రెడ్డి ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ " హైటెక్ యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో నిరంతరం కాలంతో పోటీ పడుతున్న మానవుని జీవితంలో శరీరము మనసు తీవ్ర ఒత్తిడికి గురౌతుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే దివ్యౌషధం యోగ. యోగాను ప్రపంచ దేశాలకు భారతదేశం పరిచయం చేసింది. ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారతదే శానికి ఉంది కావున భారతదేశం ప్రపంచానికి గురువుగా గుర్తింపు పొందడం గమనార్హం. యోగ ప్రతి వ్యక్తి జీవన శైలి కావాలి. యోగ చేద్దాం ఆరోగ్య భారత్ నిర్మాణానికి పాటుపడుదాం అని ప్రతి పౌరుడు ప్రతిజ్ఞ చెయ్యాలి" అని తెలిపినారు .

వి.కోట ఎస్సైగా బి. మనోహర్

విశాలాంధ్ర - వి కోట : వి.కోట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కొత్త ఎస్. ఐ.గాబి. మనోహర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న రాంభూపాల్ ఇటీవల చిత్తూరు ఎస్పీ కార్యాలయంలో చేరుకోవడంతో ఆయన స్థానంలో కాణిపాకం పి. ఎస్ లో పనిచేస్తున్న బి. మనోహర్ ఇక్కడికి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక అర్బన్ సిఐ ప్రసాద్ బాబు కు జాయినింగ్ రిపోర్టు అందజేసి బాధ్యతలు స్వీకరించారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర- సోమల : సోమలలో కోళ్ల వెంకట్రామ నాయుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనం గా అంతర్జాతీయ యోగ దినోత్సవం జరుపుకొన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రిన్సిపాల్ మరియు పోగ్రాామ్ అధికారి జయరాం పాల్గొన్నారు. విద్యార్థులకు యోగ యొక్క విశిష్టత వివరిస్తూ యోగ వలన ఆధ్యాత్మిక శక్తి ఆలంబనగా శారీరక మానసిక ఆరోగ్యం కోసం సాగించే సాధన క్రమం - యోగ అని ఇంద్రియాలను వశపరుచుకొని చిత్తాని భగవత్ చైతన్యం తో అనుసంధానం చేయడం ద్వారా ఏకాగ్రత సాధించి, పరతత్వ సాన్నిధ్యాన్ని పొందగలమని వివరించారు. విద్యార్థులు చే యోగ ఆసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవీంద్ర, సత్యనారాయణ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో యోగ నిర్వహించారు. యోగ వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని ఫస్ట్ అసిస్టెంట్ ఉమాశంకర్ తెలియజేశారు. అదేవిధంగా గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం రాజు ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక లైబ్రరీలో ఎంపీడీవో మోహన్ మురళి ఆధ్వర్యంలో యోగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పిడి తిరుమలయ్య విద్యార్థులకు యోగాలోని ఆసనాలు వివరిస్తూ విద్యార్థులతో అనేక ఆసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో మనీ,కుసుమ,తులసి బాబు, నిరంజని, రమేష్, కళ్యాణ్ కుమార్,నిర్మల, ధనుంజయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌బిఐ వారి ఆర్థిక విద్య మండల స్థాయి పోటీలు

విశాలాంధ్ర - సోమల : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సదుం నందు వారు మండల స్థాయి పోటీలు నిర్వయించారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంజంపేట విద్యార్థులు మొదటిస్థానం యోగేష్ మరియు లక్ష్మీపతి ఇద్దరు ఎంపిక అయ్యారు. తదుపరి జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవడం జరిగింది. మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు నంజంపేట ప్రధానోపాధ్యాయురాలు బి.కుసుమాంబ శుభాకాంక్షలు తెలిపారు. ఇదేవిధంగా జిల్లా స్థాయిలోను విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

మండలాలకు ప్రత్యేక అధికారులు నియామకం

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి ప్రారంభం కానున్నజగనన్న సురక్ష పథకం అమలుకు మండలాలకు ప్రత్యేక అధికారుల ను నియమించారు. జిల్లాలోని ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి తో పాటు చిత్తూరు కార్పొరేషన్ కు అలాగే నగిరి, పలమనేరు ,కుప్పం పుంగనూరు, మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులు నియమిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నెల రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి ఈ ప్రత్యేక అధికారులను నియమించారు. ఇందులో భాగంగా కులం ఆదాయం రేషన్ కార్డులో మార్పులు చేర్పులు ఆధార్ కార్డుల లింక్అప్ ,కుటుంబ సభ్యుల సర్టిఫికెట్లో తదితర సర్టిఫికెట్లను అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి రుసుము లేకుండా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పథకానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సచివాలయ సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇవ్వమన్నారు.

యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రిన్సిపాల్ తులసి రామ్ అన్నారు. పులిచెర్ల మండలం నందవనం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా వలన సమకూరే ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ అశోక్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంఈఓ లకు సన్మానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండలంలోని యు టి ఎఫ్,ఎస్ టి యు, ఉపాధ్యాయ సంఘాలచే బుధవారం ఎంఈఓ లు విజయ్ కుమార్, మనోజ్ కుమార్ లను సాలవు కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వేణుగోపాల్ వెంకటేష్, ఎస్సీ నాయకులు హేమచంద్ర రెడ్డి నాగేంద్ర వర్మ, సర్దార్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

యోగా ఒంటికి మంచిదేగా: ఎంపిపి

విశాలాంధ్ర - వి. కోట : ఆరోగ్య సూత్రాలలో వ్యాయామం చాలా ప్రాముఖ్యత కలిగిఉందని అందులో యోగా మరీ మంచిదని ఎంపీపీ యువరాజ్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన స్వగ్రామం చింతమాకులపల్లి పంచాయతీ సచివాలయంలో సిబ్బంది, గ్రామస్తులతో కలసి కాస్సేపు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి మనిషి యోగా చేసే అలవాటు చేసుకోవాలన్నారు. యోగా వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాక మానసికంగా ఉల్లాసంగా ఉండగలమన్నారు. అనేక రకాల రోగాల బారిన పడే అవకాశం ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గడం ద్వారా శరీరానికి ఎన్నో ఉపయోగాలుంటాయన్నారు.

యోగా వల్ల ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర - గంగవరం : యోగ వల్ల ఆరోగ్యం చేకూర్చమే కాకుండా మనసు ప్రశాంతంగా స్థిరంగా దృఢంగా ఉంటుందని ఎంపీడీవో తాజ్ మస్రూర్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్క రించుకొని మండల పరిషత్ కార్యాలయం ఎదుట అధికారులు ప్రజాప్రతినిధులు సిబ్బంది యోగాసనాలు వేసి కార్యక్రమం నిర్వహించారు.

ఫీజులు దోపిడీని అరికట్టాలి

: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో కార్పొరేట్ పాఠశాలలో ఫీజులదోపిడీలు అరికట్టాలనిపుత్తూరు డివిజన్ డివైఓ వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు డీ.మహేష్ పుత్తూరు పట్టణ అధ్యక్షులు దిలీప్ మాట్లాడుతూ పుత్తూరు మండలం పరిధిలోని కార్పొరేట్ పాఠ శాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రైవేటు అద్దె బిల్డింగులు కూడా బిల్డింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారని బుక్స్ ,యూనిఫార్మ్, బెల్టు, షూలు, పెన్సిల్, పెన్నాలు వగైరా వస్తువులు అన్నీ కూడా తమ పాఠశాల కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆంక్షలు పెడుతున్నారని తెలిపారు స్కూలు బస్సులు కూడా కాలం చెల్లినటువంటివని ఆయన కూడా దానిని నడుపుతున్నారని వాటి పైన కూడా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు ఉన్నత విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. డివైఓ గారు మాట్లాడుతూ వీటన్నిటి పైన విచారించి అలాంటి పాఠశాల ఏదైనా ఉంటే చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప సురేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పరిపూర్ణ ఆరోగ్యానికి యోగా దివ్య ఔషధం

విశాలాంధ్ర - చంద్రగిరి: యాంత్రిక యుగంలో పరి పూర్ణ ఆరోగ్యానికి యోగ దివ్యఔషధం లాంటిదని యోగ శిక్షకులు వరం దామరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చంద్రగిరి బాలుర జూనియర్ కళాశాలలో బుధవారం యోగ ఉత్సవాలు నిర్వహించుకున్నారు. ఉచితంగా తన సహచరులు మాజీ ఉద్యోగులకు యోగా శిక్షణ ఇస్తున్న ఆయన బుధవారం ప్రత్యేకమైన ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యోగ యొక్క విశిష్టత ఆవశ్యకతను వివరిస్తూ ఐక్యరాజ్య సమితి వేదికపై 2014 సెప్టెంబర్ 27న జరిగిన 69వ సమావేశంలో ప్రధాని మోదీ అంతర్జా తీయ యోగా దినోత్సవం జరపాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. పరిపూర్ణ ఆరోగ్యం కోసం ప్రపంచ మానవాళికి యోగా ఉపకరిస్తుం దని తీర్మానించారన్నారు. యోగాతో ఏకాగ్రత, బుద్ధి కుశ లతలు వికసిస్తాయి. అన్ని రకాల అనారోగ్య సమస్యల్ని ఖర్చులేకుండా నయం చేసుకోవచ్చని తెలిపారు. తగిన సమతుల ఆహారం తీసుకునే వీలు యోగా ద్వారానే కలుగుతుందని ప్రాణాయామం ద్వారా కోరిన రీతిలో శ్వాస అదుపులోకి వస్తుందని, ఏకాగ్రత పెరుగుతుందని, అల సట, ఆందోళన, ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. అద్భుతాలను సాధించ వచ్చ న్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బెంగళూరు శ్వాస అంతరాతీయ యోగా విశ్వవిద్యాలయం స్థాపించి యోగా వ్యాప్తికి తోడ్పడుతున్నట్లు తెలిపారు. ఏకాగ్రతకు ఏకైక మార్గం యోగా అన్నారు. యోగాపై ఆశక్తి కల వారు చంద్రగిరి బాలుర కళాశాల ఆవ రణలో తాము అందించే ఉచిత యోగా శిక్షణ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాహ శిక్షకులు బాషీద్, కుమార్, రమేష్, యోగ అభ్యాసకులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - చిట్టమూరు : మండలంలోని జీఎంఎన్ జడ్పీ హైస్కూల్ ఆవరణంలో రిజర్వ్ బ్యాంకు మేనేజర్ బుధవారం మండలంలోని పదవ తరగతి 9వ తరగతి విద్యార్థులకు బ్యాంకు సేవలపై క్విజ్ పోటీ లు నిర్వహించగా అందులో ప్రథమ ద్వితీయ తృతీయ భాగాలుగా ఏర్పాటు చేసి వారికి బహుమతి ప్రధానం నగదు అందజేయడం జరిగి నది. ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆంధ్ర ప్రదేశ్ మేనేజర్ మాట్లాడు తూ విద్యార్థి దశ నుండే బ్యాంకు సేవలపై దృష్టి సారించి రానున్న రోజులలో వారి మేధాశక్తిని ఆర్థిక వ్యవస్థపై అవగాహన చేయాలని ఈ అవగాహన సదస్సులో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా అం దులో యాకసిరి జిల్లా పరిషత్ పాఠశాలకు సంబంధించి 10వ తరగతి చదువుతున్న తలారి యశ్వంత్ ,పనబాక సనత్ సుజన్ మంచి సమాధానాలు ఇచ్చి మూడవ స్థానం సంపాదించారు వీరికి సర్టిఫికేట్ మరియు 1500 రూపాయలు నగదు విద్యార్థులకు రిజర్వ్ బ్యాంక్ మేనేజర్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంక్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అరాకచక శక్తుల ఆట కట్టిస్తా :సిఐ

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ రాజశేఖర్

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రజల సహకారంతో సంఘవ్యతిరేకంగా వ్యవహరించే అరాచక శక్తులు ఆట కట్టిస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన చంద్రగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రాజశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన చంద్రగిరిలో బాధ్యతలు స్వీకరించారు. 2009 వ బ్యాచ్ కు చెంది పాకాల లో 14 నెలల విధులు నిర్వహించిన ఆయన బదిలీపై చంద్రగిరికి వచ్చారు. నూతనంగా విస్తరింప బడిన జాతీయ రహదారిలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక మట్టి అక్రమ రవాణా, ప్రభుత్వ భూముల కబ్జాదారులపై కొరడా ఝుళిపిస్తామన్నారు. సామాన్య ప్రజల రక్షణకు భంగం కలిగించే చర్యలను సహించబో నన్నారు. గంజాయి వినియోగం, అమ్మకాలను అరికడతానన్నారు. శాంతి భద్రతలు కు మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు.

నాడు - నేడు పనుల మౌలిక సదుపాయాలు పూర్తికావాలి

జగనన్న విద్యా కానుక బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేయాలి: జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు -నేడు కార్యక్రమంలో భాగంగా నిర్మితమవుతున్న పాఠశాల భవనాలు మరియు ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటు వేగవం తం చేసి జూన్ నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని జిల్లా జాయి ంట్ కలెక్టర్‌డికె బాలాజీ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు .బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మనబడి నాడు - నేడు, జగనన్న విద్యాకానుక,తదితరమౌలిక సదుపాయాల పురోగతిపై డీఈవో, డిప్యూటీ డిఇఓ మండల విద్యాశాఖ అధికా రులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు దశలవారీగా రెండవ దశ నాడు నేడు పనులలో పురోగతి ఉండేలా చర్యలు చేపట్టాలని తెలి పారు. పాఠశాల భవ నాల నిర్మా ణాలు వివిధ దశల్లో ఉన్న వాటిలో స్టేజి వారి పురోగతి ఉండేలా చర్యలు చేపట్టి జూన్ ఆఖరిలోపు పాఠశాలల మౌలిక సదుపా యాలు పూర్తి కావాలన్నారు. జిల్లాలో మం జూరు చేసిన 398 కిచెన్ షెడ్లలో 395 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. పాఠశాలల్లో విద్యుదీకరణ పనులు 632 గాను 631 పురోగతిలో ఉన్నా యని, మిగిలినవి గడువులోపు పూర్తిచేయాలని తెలిపారు. జగనన్న విద్యా కానుక కిట్లను సకాలంలో అందించి బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. నాడు నేడు ఫేజ్1లో పూర్తి కాకుండా మిగిలిన పనులను ఫేజ్2లో 886 పాఠశాలలలో రూ.25. 23 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. ఎస్టిమేట్లను శుక్రవారంలోపు పూర్తిచేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ను ఉద్దేశిం చారు. ప్రతి బడిఈడు పిల్లలందరూ బడిలో చేరేలా చర్యలు చేపట్టా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శేఖర్, ఎస్ఎస్ ఎ ప్లానింగ్ కోఆర్డి నేటర్ రామచంద్రారెడ్డి, కమ్యూ నిటీ మొబలై జేషన్ అధికారిసురేష్, తదితర విద్యాశాఖ సంబంధిత అధికా రులుపాల్గొన్నారు.

జనం చెంతకే సంక్షేమం... అర్హతే ప్రామాణికం

- బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా
- జడివానలోనూ తరగని ఆదరణ
- గడప గడపకు మాహా పాదయాత్రకు విశేషస్పందన

విశాలాంధ్ర - పాకాల : అర్హతే ప్రామాణికంగా జనం చెంతకే సం క్షేమ పథకాలను అందజేస్తున్నట్లు మోహిత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలు అందలేదనే పరిస్థితి ఉండరాదని స్పష్టంచేశారు. సీఎం జగనన్న బడుగు బలహీన వర్గాల ఆర్థిక భరోసా కల్పి స్తున్నారని మరో మారు గుర్తుచేశారు. బుధవారం లింగనపల్లి పంచాయతీ పరిధిలోని పాతూరు, కావలివారి పల్లి, లింగనపల్లి గ్రామాలు, అలాగే కె.వడ్డేపల్లి పంచాయతీ పరిధిలో బీసీ కాలనీ, పోలిరెడ్డిపల్లి, చెంచులక్ష్మి కాలనీలో గడప గడపకు మహాపాదయా త్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేసిన లబ్ధిని ఇంటింటికీ వెళ్లి గణాంకాలతో సహా తెలియజేస్తూ కరపత్రాలను ఆయన ప్రజలకు అందజేశారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. స్థానిక సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటా మోహిత్‌రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. పల్లె గడపలు మోహిత్ రెడ్డి పాదయాత్రతో మురి సాయి. ఆయా గ్రామా లలో గజ మాలలు, హారతులతో ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. ఉదయం 7 గంటలకే పాదయాత్రతో మోహి త్‌రెడ్డి పల్లె గడపలు తొక్కారు. ప్రజలతో మమేకమయ్యారు. జడివా నలోనూ ప్రజలు ఆదరణ కనబరిచారు. మోహిత్ రెడ్డి పాదయా త్రకు జడివాన అడ్డం కిగా మారినా.. నెరవక ముందుకు సాగారు. వెంట ప్రజలు, పార్టీ శ్రేణులు నడిచారు. ప్రజలు అభిమానంతో ఆయనపై పూల వర్షం కురిపించారు.

అవినీతికి తావులేకుండా... : ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదును అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మోహిత్ రెడ్డి వెల్లడించారు. బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిఅని కొనియాడారు. అర్హత కలిగిన వారు ఎవరైనా పథకాలు పొందకపోతే వాటి కారణాలు, సమస్యలు గుర్తించి సచి వాలయ పరిధిలో క్యాంపులు నిర్వహించి లబ్ధిదారులకు అవసరమైన ధ్రువపత్రాలను అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. ఈ నెల 23వ తేదీన కార్యక్రమం ప్రారంభమవుతుందని వివరించారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరంగా పరితపించే సీఎం జగనన్నను వచ్చే ఎన్నికల్లో మరోమారు దీవించాలని విజ్ఞప్తిచేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అవకాశం ఇవ్వాలని, మన ప్రాంతం మరింత అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. సీఎం జగన్ ఆశయసాధ నకు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సేవాగుణానికి అనుగుణంగా ప్రజా సేవకు సంకల్పి స్తానని హామీ ఇచ్చారు. పేదరిక నిర్మూలనకు సీఎం జగన్ చేస్తున్న యజ్ఞంలో శ్రామికుడనై పనిచేస్తానని వెల్లడించారు. 2024 ఎన్ని కల్లో చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నైన నన్ను ఆశీర్వదిం చాలని మోహిత్ రెడ్డి ప్రజలకు విన్నవించారు.

రూ.3.15 కోట్లతో అభివృద్ధి పనులు : లింగనపల్లి, కె.వడ్డేపల్లి పంచాయతీలలో రూ.3.15 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈరెండు పంచాయతీలలో జగనన్న సమావేశ మందిరం, యోగాధ్యాన మందిరం, ఆర్వో వాటర్ ప్లాంట్, కర్మక్రియల కేంద్రం కమ్యూనిటీ హాలు, స్మశాన వాటికలో సౌకర్యాల కల్పన, గ్రామ వేదికలు, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ, పాల శీతలీకరణ కేంద్రం పనులు నిర్మాణ దశలో కొనసా గుతున్నాయని వివరించారు. అచ్చమ్మ అగ్రహారంలో ఎంపీపీ స్కూల్ అభివృద్ధిలో మౌలిక సదుపాయాల కల్పనకు నాడు - నేడు పథకం కింద రూ.62 లక్షలతో పాఠశాలలో ఆహ్లాదకర వాతావ రణం ఏర్పాటు చేశామన్నారు. మోహిత్ రెడ్డి పాదయాత్రలో లింగనపల్లిలో పట్టు పురుగులు సాగును పరిశీలించారు. రైతు మునిరాజరెడ్డితో మాట్లాడారు. పట్టుపురుగుల సాగును ప్రోత్సహించేందుకు సబ్సిడీ ఇచ్చేదని నేడు ఆసబ్సిడీ ఇవ్వడం లేదని తెలిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపా లని కోరారు. అందుకు మోహిత్ రెడ్డి కూడా హామీ ఇచ్చారు. వైఎస్సార్ పశు భీమా పథకం అమలు కార్యక్రమంలో పాల్గొన్నారు. గొర్రెలను పోషక మందులు వేశారు. ప్రతి గడపలో ప్రజలకు విన మ్రంగా నమస్కరిస్తూ.. ఏదేని సమస్యలు ఉన్నాయా అంటూ విన తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పారిశుధ్య పంచాయతీ ధ్యేయం: జెడ్పిటిసి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరిని స్వచ్ఛ పారిశుధ్య పంచాయతీగా చేయ టమే ధ్యేయమని జడ్పిటిసి చిల్లకూరు యుగంధర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆకుతోట వీధిలో 10 లక్షల రూపాయలు తుడా నిధులతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. చంద్రగిరి మూడవ సెగ్మెంట్లో దీర్ఘకాలంగా ఉంటున్న డ్రైనేజీ సమస్య స్థానిక ప్రతినిధుల సహ కారంతో పరిష్కారమైంది. డ్రైనేజీ నిర్మాణానికి తుడా నిధులు మంజూరు చేసిన స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు వైకాపానాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీకొత్తపార్టీవేణుగోపాల్‌రెడ్డి, నాయకులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి,హేమచంద్ర రెడ్డి,ఉమామహేశ్వర్,కొత్తపాటి పవన్ కుమార్ రెడ్డి,దేవరాజుల రెడ్డి లు పాల్గొన్నారు.

తలకోన చైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - యర్రావారిపాలెం : తలకోన సిద్దేశ్వర ఆలయ చైర్మన్గా భూమిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి బుధవారం ఆలయ ప్రాంగ ణంలోఈవో జయకుమార్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తలకోన అభివృద్ధి చేయడానికి మరింత వేగంగా కృషి చేస్తానన్నారు.మాస్టర్ ప్లాన్ ప్రకారం కోనేరు నిర్మాణం త్వరగా పూర్తిచేయడం,నాలుగు మాడ వీధులు అభివృద్ధి,త్రాగునీరు, వైద్య సౌకర్యం, గుడి గోపురం నిర్మాణం,తలకోన జలపాతానికి వెళ్లే రోడ్డు ప్రమాద సూచిక బోర్డులు, పార్కులు ,గోసాల,వీధి లైట్లు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామ న్నారు.అలాగే తలకోనలో అసాంఘిక కార్యక్రమాలు మద్యం మాంసం పూర్తిగా నిర్మూలనకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎం ఆర్ సి రెడ్డి, జెడ్పిటిసి కరుణాకర్ రెడ్డినాగార్జున రెడ్డి రేవతి రెడ్డప్ప రెడ్డి రెడ్డి,సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ళు నిర్మాణాలు వేగవంతం చేయాలి

- హౌసింగ్ డిఈ

విశాలాంధ్ర - బాలాయపల్లి : జగనన్న ఇళ్ళు నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ డిఈ జహీర్ అహ్మద్ అన్నారు. మండలంలోని నిండలి సచివాలయం లో ఇళ్ల నిర్మాణా లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని గ్రామీణ ప్రాంతాల్లో 375 ఇళ్ళు మంజూరు అయ్యాయని 150 ఇళ్ళు నిర్మాణం లో ఉన్నాయన్నారు. అదేవిధంగా జగనన్న లేఔట్‌లో 151 ఇళ్ళకిగాను 50 ఇళ్ళు నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన లబ్ధిదారులు కూడా ఇళ్ళు ప్రారంభం చేయాలన్నారు.

నిండలి గ్రామంలో ఆర్డీవో తనిఖీలు

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని నిండలి గ్రామంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ బుధవారం పర్యటించారు. సర్వే నెంబర్ 139 లో 16 మంది కి 77 సెంట్లు వంతున అసైన్మెంట్ పట్టాలు ఇచ్చి పొలాల్లోకి దారి చూపించడంలేదని బాధితులు ఫిర్యాదు మేరకు ఆయన క్షేత్రస్థాయిలోపరిశీలించారు.వారంరోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని బాధితులుకి హామీ ఇచ్చిన ఆయనతహసీల్దార్‌నిరెండు రోజుల్లో నివేదిక ఇవ్వమనిఆదేశించారు. ఈకార్యక్రమంలోతహసీల్దార్ శ్రీనివా సులు,ఆర్ఐపూర్ణ, మండలసర్వేయర్ శరత్‌సర్పంచి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.250 కోట్లు భూమి కబ్జా చేయడం కోసమే

బియ్యపు మధు లాబీయింగ్

ఎమ్మార్వోలను అడ్డం పెట్టుకుని కోట్లు దోచేస్తున్నారు: బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రేణిగుంట మండలం తూకివాకంలో రూ.250 కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జా చేయడం కోసం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి లాబీయింగ్ చేసున్నారని... ఎమ్మార్వోలను అడ్డం పెట్టుకుని రూ.కోట్లు దోచేస్తున్నారని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రేణిగుంట తహసీల్దారు శివప్రసాద్‌ను అడ్డం పెట్టుకుని ఎంతో విలువైన భూములు ఎమ్మెల్యే కబ్జా చేశారని ఆరోపించారు. తూకి వాకంలో 14 ఎకరాలు రూ.250 కోట్లు విలువ చేస్తుందనన్నారు. దానికోసమే శివప్రసాద్ బదిలీ కాకుండా బియ్యపు మధు విజయవాడలో లాబీయింగ్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కలెక్టర్ వెంటనే స్పందించి కబ్జా భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి ప్రజలు ఎవరూ కూడా వైసీపీ నాయకులు వేస్తున్న ప్రభుత్వ భూములలో ఫ్లాట్స్‌ని కొనవద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఎమ్మార్వోలను అడ్డం పెట్టు కుని ప్రభుత్వ భూములు ఆక్రమించి... దొంగ రికార్డులు సృష్టించి కోట్లు దోచుకుంటున్నారన్నారు. దీనిపై తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోలేదన్నారు. తాము టీడీపీ కార్యాలయం నుంచి సీఎం వోకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కారణంగానే తహసీల్దారు శివప్ర సాద్ బదిలీ జరిగింద న్నారు. ఎమ్మార్వో బదిలీ అయితే ప్రజలు బాణాసంచాలు పేల్చి ఆనందం వ్యక్తం చేశారన్నారు. రేణి గుంట తహసీల్దారు శివప్రసాద్ ను అడ్డం పెట్టుకుని ఎమ్మెల్యే బియ్య పుమధు అనాసంపల్లిలో 335 సర్వే నెంబర్ లో 31 ఎకరాలు కాజేసి మునిరెడ్డి అనే వ్యక్తితో కలసి ఫ్లాట్స్ వేసి విక్రయిం చాలని చూస్తున్నా రన్నారు. అలాగే కరకంబాడి వద్ద సర్వే నెంబర్ 546/1 లో 4.51 సెంట్లు... 338 లో 5.5 ఎకరాలు కాజేశార న్నారు. తహసీల్దారు కార్యాలయం వెనుక సర్వే నెంబర్ 341 లో 7 ఎకరాలు... చెంగారెడ్డి పల్లి సర్వే నెంబర్ 537/6 లో 2.50 ఎకరాలు కబ్జా చేశారన్నారు. మునగల పాళెం హైస్కూల్ గ్రౌండ్ ని వైసీపీ నాయకుడు కిషోర్ రెడ్డితో కబ్జా చేయించారన్నారు. ఇవన్నీ జగన్మోహన్ రెడ్డికి కనపడవా అని ప్రశ్నించారు. తిరుపతి కలెక్టర్ వెంటనే స్పందించి ఈ ఆక్రమణలపై విచారణ జరిపించాలని సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. తొట్టంబేడు తహసీల్దారు సుధీర్ రెడ్డి కూడా దారుణంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ఎన్ని రోజులు డిప్యూటీ తహసీల్దార్ ని తహసీల్దార్ గా ఉంచుతారని ప్రశ్నిం చారు. శ్రీకాళహస్తి ప్రజలకి వైసీపీ నాయకులు వేసే లేఔట్ లలో ఎవరు ఫ్లాట్స్ కొనవద్దని సూచించారు. వచ్చే రోజుల్లో అవన్నీ రద్దు అవుతాయన్నారు. ప్రజలు ఈ విషయాలు గుర్తించాలని ఆయన కోరారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా



ఎస్సీవీనాయుడును టీడీపీలోకి స్వాగతిస్తున్నాం

- త్వరలో మాజీ ఎమ్మెల్యే వద్దకు స్వయంగా వెళతా : బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడును తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా స్వాగతిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్సీవీనాయుడు తెలుగుదేశం పార్టీలోకి వస్తుంటే తాను అభ్యంతరం చెప్పినట్లు జరిగిన ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కొన్ని పత్రికల్లో కూడా ఈ విషయమై వార్తలు వచ్చాయని... దీనిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చెప్పారు. ఎస్సీవీ నాయుడు చాలా సీనియర్ నేత అని... తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డితో కూడా కలసి పని చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి టీడీపీలోకి వస్తే తాను ఎందుకు అభ్యంతరం చెబుతామని ఆయన ప్రశ్నించారు. సమాచార లోపం వలన తన మాటలను కొందరు వక్రీకరించారని ఆయన చెప్పారు. ఎస్సీవీనాయుడును మొదట తానే పార్టీలోకి ఆహ్వానించానన్నారు. తన తండ్రిబొజ్జలగోపాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలకు కూడా ఆయన హాజరైనట్లు ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గుర్తు చేశారు. చంద్రబాబును మొదట కలిసే ముందు తనకు కూడా ఎస్సీవీనాయుడు ఫోన్ చేశారని... అయితే ఆ సయమంలో తన ఫోన్ కలవక పోవడంతో ఈ సమస్య ఏర్పడిందన్నారు. ఎస్సీవీనాయుడు, తాను ఇద్దరం కలసి ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును కలిశామన్నారు. ఎలాంటి కండిషన్లు లేకుండా ఎస్సీవీనాయుడు తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి పని చేయాలని ఎస్సీవీనాయుడుకు చంద్రబాబు నాయుడు సూచించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీవీనాయుడుకు మంచి గౌరవ స్థానం ఉంటుందన్నారు. తాను త్వరలో ఎస్సీవీనాయుడు ఇంటికి వెళ్లి సగౌరవంగా ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తానని... ఆరోజు ఇద్దరం కలిసి మీడియాతో మాట్లాడతామన్నారు. ఇక ఎస్సీవీ నాయుడుతో పాటు మరికొంతమంది తెలుగుదేశం పార్టీలోకి వస్తారని... వారిని కూడా తర్వలో ఆహ్వానిస్తామని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు.

బొజ్జలసుధీర్‌కు సమస్యలు ఏకరువు పెట్టిన బాలాజీలైన్ మహిళలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని 32 వార్డు బాలాజీ లైన్ మహిళలు తాము ఎదుర్కొం టున్న ఇబ్బందుల్ని నియోజకవర్గ టీడిపి ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎదుట ఏకరువు పెట్టారు. సువర్ణ ముఖినదిలో ఇసుక అక్రమంగా తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయి నీరు సరిగా రావడం లేదని సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన కట్టమీద కొంతమంది యువకులు గంజాయి వాడుతూ, మద్యం సేవించి వీర విహారం చేస్తున్నారని, మహిళలు కట్టమీద నడవాలంటేనే మహిళలు పిల్లలు భయపడుతున్నారని, పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యధావిధిగా సాయంత్రం 6 గంటలు నుంచి రాత్రి 10 గంటల వరకు గంజాయి బాబులు, మద్యం బాబులు వీరహారం చేస్తుంటారని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డితో మహిళలు వాపోయారు. వెంటనే స్పందించిన బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కమిషనర్‌కి, వన్‌టౌన్ ఎస్ఐకి ఫోన్‌చేసి సువర్ణముఖి నదిలో ఇసు అక్రమంగా తరలించడం ఆపాలని, అదేవిధంగా కట్టమీద గంజాయి మద్యం సేవించే వారి ఆటకట్టించాలని, ఇలాంటి కార్యకలాపాలు కట్టమీద జరగకుండా చూడా లని విజ్ఞప్తి చేశారు. సమస్యలపై స్పందించిన బొజ్జల సుధీర్‌రెడ్డి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ బిల్లులతో జనాలకు షాక్

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట సిఐటియు కార్యాలయంలో విద్యుత్ చార్జీల పెంపుపై మంగళవారం సిఐటియు మండల కార్యదర్శి ఎస్ ముకుంద ఆధ్వర్యంలో పంప్లేట్ విడుదల చేశారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలను ఉద్దేశించి ముకుంద మాట్లాడుతూ ఇప్పుడు వస్తున్న కరెంటు బిల్లులతో జనాలు షాక్‌కు గురవుతున్నారన్నారు. ఫిక్స్‌చార్జీలు, సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్‌చార్జీలు పేరుతో జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభు త్వం వెంటనే స్పందించకపోతే ప్రజలు తిరుగుబాటుచేసే రోజు వస్తుందని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో సిఐటియు మండలకమిటీ సభ్యులు జనార్ధన్, భూపతి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

కుతూహలమ్మ జయంతి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర -తిరుపతిరూరల్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ స్వర్గీయ డాక్టర్ గుమ్మడి కుతూహలమ్మ జయంతి సందర్భంగా జెన్ అకాడమీ అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, జూడో కోచ్ గోపి, సూర్య చరణ్, అచ్యు తానంద, క్రీడాకారులు బుధవారం తిరుపతిలోని రుయా హాస్పిటల్ నందు 500 మంది పేదలకు అన్నదానం చేశారు.కుతూహలమ్మ ఆశీస్సులతో ప్రజా సేవలను కొనసాగిస్తూ నిరంతరం ప్రజ లతో ఉంటామని రాజేష్ అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ గా రాజకీ య జీవితం ప్రారంభించి, వేపంజేరి,జిడి నెల్లూరు లకు 5సార్లు ఎమ్మెల్యేగా, ఆరోగ్యశాఖ మం త్రిగా, డిప్యూటీస్పీకర్‌గా చేసిన కుతూహలమ్మ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని భానుప్రకాష్ రెడ్డి అన్నారు.వేల మంది క్రీడాకారులకు క్రీడలకు అమ్మ చేసిన సహాయం ఎప్పటికి మరచిపోలేమని కిరణ్ కుమార్ అన్నారు.

ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని శ్రీకాళహ స్తిలోని సుఖబ్రహ్మ శాస్త్రం నందు యోగ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి పలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ పాలగమండలి చైర్మన్ కోలా ఆనంద్ పాల్గొని సుఖబ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతి పూజ శ్రీగురువు విద్యా స్వరూపానందగిరి స్వామీజీ పరమాత్మనంద స్వామీజీ యోగ గురువులకు మార్కండేయులు, భాస్కర్ లను శాలువాతో సత్కరించి పాదాభివందనాలు చేశారు. యోగాతో పాజిటివ్ థింకింగ్ వస్తోందన్నారు. శరీరం, ఆత్మలను పరిపూర్ణం చేసే అద్భుత సాధనం యోగా అని, అనేక రోగాలను మటుమాయం చేసే మహా అద్భుతమైన వైద్యం యోగా అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను ప్రతినిత్యం ఆచరించడంవల్ల వారు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే అనేక రకమైన శారీరక ఇబ్బందులను మటుమానంచేసే మహా అద్భుతమైన వైద్యం యోగాని ప్రతిఒక్క మహిళ యోగ అభ్యసనం చేయడంచే వారు నిర్మలమైన శాంతితో పరిపూర్ణమైన ఆరోగ్యంతో ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గరికపాటి రమేష్, రాజేశ్వరరావు సుబ్రహ్మణ్యంరెడ్డి, యోగ అభ్యాసకులు పాల్గొన్నారు.

అసైన్ మెంట్ భూములను పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం గొల్లపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 104లోని 75.30 సెంట్లు భూమి మేత పోరంబోకును ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ బుధవారం పరిశీలించారు. డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రమణయ్య నలుగురు రైతులకు అసైన్మెంట్ పట్టాఇవ్వాలని కోరిన విషయంపై ఆయన భూమిని పరిశీలించారు. నలుగురు రైతులు 6.35 సెంట్లు భూమిలో నిమ్మ చెట్లు వేసి అవి చేస్తుండగా 7.18 సెంట్లు తెలుగుగంగ కాలు వకు తీసుకోగా, 58.20 సెంట్లు భూమి రిజర్వ్ ఫారెస్ట్ గా ఉంది. 3.57 సెంట్లు భూమి ఖాళీగా ఉంది. ఆర్డీఓ డివిజనల్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లుతో ఆ భూమిని పరిశీలించారు.ఆర్డీఓ నలుగురు రైతులకు ఆ భూములో ఎవరు దిగడానికి లేదని రిజర్వ్ ఫారెస్ట్‌గా నమోదయిందని సూచించారు. పట్టాల పంపిణీకి వీలు కాదని స్పష్టంచేశారు. ఆర్డీఓతో పాటు గూడూరు తాసిల్దార్ బాలలీలారాణి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చక్రి, గూడూరు, గ్రామీణ అధికారి మరియు గ్రామ సర్వేయర్ ఉన్నారు.